batukammanews.com
TEL/2019/78873

బతుకమ్మ

24 నవంబర్ 2026
మంగళవారం

తాజా వార్తల సద్దిమూట

అంబం అక్షరాలు పుస్తకం అవిష్కరణ

హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాంగణంలో శాంతా–పసంత ట్రస్టు సౌజన్యంతో నిర్వహించిన బాలల సాంస్కృతికోత్సవంలో భాగంగా నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం అంబం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు సృజించిన “అంబం అక్షరాలు” బాలల కథల సంపుటిని మాజీ ఐఏఎస్ అధికారి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక సలహాదారుడు కె.వి. రమణాచారి చేతులమీదుగా ఘనంగా ఆవిష్కరించబడింది.

– నిజామాబాద్, బతుకమ్మ





రైస్ మిల్లర్లపై ఈడీ ఉచ్చు...!

తెలంగాణలో రూ.6,700 కోట్ల ధాన్యం మళ్లింపు..

- 2021--22 నుంచి భారీగా పక్కదారి పట్టిన సీఎంఆర్
- 3 వేలకుపైగా మిల్లుల రికార్డులపై నజర్
- అక్రమ ఆస్తుల జప్తు దిశగా దర్యాప్తు సంస్థ అడుగులు

తెలంగాణలో ప్రభుత్వ ధాన్యం మళ్లింపు ఆరోపణలు తీవ్ర సంచలనం కలిగిస్తున్నాయి. 2021--22 నుంచి ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.6,700 కోట్ల విలువైన ప్రభుత్వ ధాన్యం అక్రమంగా పక్కదారి పట్టినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ప్రాథమికంగా గుర్తించినట్లు సమాచారం. మిల్లర్లకు మర అడించాడానికి కేటాయించిన (దాన్యం) క్లప్టం మిల్లింగ్ రైస్ ఎఫ్ సిఐ కి చెరకపోవడమే ఈ వ్యవహారంలో ప్రధానంగా అవినీతి ఆరోపణలు బహిర్గతయ్యాయి. ఇటీవల కాలంలో సన్న బియ్యం స్థానంతో రిసైక్లింగ్ బియ్యంను అప్పగించి ప్రభుత్వఖజానాకు రూ.150 కోట్ల నష్టం వాటిల్లేలా చేసిన 16 రైస్ మిల్లులపై సిఐడి కేసులు నమోదు చేసి మిల్లర్లను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. పౌరసరఫరాల శాఖ సీఎంఆర్ కోసం కేటాయించిన వడ్లను, మర అడించిన బియ్యంను పక్కదారి పట్టించి మిల్లర్లు దందాలు చేసినట్లు గుర్తించి ఈడి రంగంలోకి దిగాల్సి వచ్చింది.ఈ భారీ వ్యవహారంపై లోతుగా దృష్టి సారించిన దర్యాప్తు సంస్థ, రాష్ట్రంలోని వివిధ రైస్ మిల్లుల ఆర్థిక లావాదేవీలపై విచారణను మరింత ముమ్మరం చేసింది.

– హైదరబాద్, బతుకమ్మ

కృష్ణా జలాల తరలింపుపై

సీఎం వైఫల్యం..!

విభజన చట్టం ప్రకారం నీటి వనరుల పంపిణీ చేసుకుందాం
తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అచేతన, నిస్సహాయతతోనే కృష్ణా జలాలను ఏపీ తరలించుకు పోతోందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి చేతగానీ తనమే తెలంగాణకు శాపంగా మారిందని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లోని రాజమండ్రిలో తన స్నేహితురాలిని సోమవారం కవిత పరామర్శించారు. స్నేహితురాలి అత్త ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రాలుగా విడిపోయినా తెలుగు ప్రజలుగా మనందరం ఎప్పుడూ కలిసుండా లనేదే తన అభిమతమన్నారు. అదే సమయంలో రెండు రాష్ట్రాల మధ్య నీటి వనరుల పంపిణీ ఇతర ఏ అంశాల విభజన చట్టంలో ఉన్న అంశాల ప్రకారమే జరగాలని సూచించారు. నీటి పంపకాల విషయంలో విభజన చట్టం, ట్రిబ్యునల్, అపెక్స్ కౌన్సిల్ సూచించే విధానాల ప్రకారం నడుచుకోవాలని ఈ విషయంలో ఏపీ సీఎం చంద్రబాబు సహకరించాలని కోరారు.

– వెబ్ డెస్క్ , బతుకమ్మ

సాగులో ఉన్న పాతపట్టా భూములను రక్షించాలి..

ప్రభుత్వాలు రెండు సార్లు పట్టాలు ఇచ్చిన సాగుదారుల పైన అటవీ అధికారుల అడ్డంకులు
సీపీఐ(ఎం. ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వి.ప్రభాకర్

మూడు తరాలుగా సాగులో ఉన్న పాతపట్టా భూము లను రక్షిం చాలని, గత రెండు ప్రభుత్వాలు రెండు సార్లు పట్టాలు ఇచ్చిన సాగుదారుల పైన అటవీ అధికా రుల అడ్డంకులు ఆపివేయాలని సీపీఐ(ఎం. ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వి.ప్రభాకర్ డిమాండ్ చేశారు.

– సిరికొండ, బతుకమ్మ



ఆగని అక్రమ ఇసుక దందా..!

- మద్నూర్ దోంగ్లి ఉమ్మడి మండలాల్లో రాత్రివేళ యథేచ్ఛగా రవాణా
- మంజీరా నది పరివాహక ప్రాంతం కేంద్రంగా దందా..
- ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని ప్రజల ఆవేదన..
- ఉన్నతాధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్



సీతానగరిపై శ్రీవారి డోల సేవ..



నేడే లింబాద్రిగుట్ట జాతర

లింబాద్రిగుట్ట కార్తీక మాస బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం కొండపై సీతానగరిలో శ్రీలక్ష్మీనృసింహస్వామికి డోలాసేవ నిర్వహిం చారు. ఈ కార్యక్ర మంలో భాగంగా ఆలయ ధర్మకర్త పార్థసారథి ఆధ్వర్యంలోని అర్చక బృందం

– భీమ్ గల్, బతుకమ్మ



మిగితా..2 లో

రైస్ మిల్లర్లపై ఈడీ ఉచ్చు..!

మాజీ ఎమ్మెల్యేకు సంబంధించిన ప్రాంగణాల్లో తనిఖీలు.....

దర్యాప్తులో భాగంగా మాజీ ఎమ్మెల్యే రేఖా నాయక్‌కు సంబంధించిన రైస్ మిల్లుతో పాటు నివాసంలో ఈడీ అధికారులు విస్తృతంగా సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సుమారు రూ.30 లక్షల నగదు, పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇదే క్రమంలో ఏఆర్ఎస్ ఇండస్ట్రీస్‌తో పాటు మరికొన్ని రైస్ మిల్లుల కార్యకలాపాలపైనా అధికారులు విచారణను కొనసాగిస్తున్నారు. నిజామాబాద్ జిల్లాలోను మాజీ ఎమ్మెల్యేపై సీఎంఆర్ పక్కదారి వ్యవహారంలో కేసు నమోదైన విషయం తెలిసిందే. ఓక్క నిజామాబాద్ జిల్లాలో అప్పటి సంయుక్త కలెక్టర్ పై కేసు నమోదు కాగా పౌరసరఫరాల శాఖ డివిం, డిఎస్ఓ ను సస్పెండ్ చేశారు అప్పట్లో. అదే మాదిరిగా తాజాగా సన్న బియ్యం స్థానంలో దొడ్డు బియ్యంను పాలిష్ చేసి ఎఫ్ సిఐకి రైస్ మిల్లుల ద్వారా అప్పగింతలో సిఐడి ప్రధాన పాత్ర పోషించిన డిఎస్ఓను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఇదే క్రమంలో చాల మంది రైస్ మిల్లర్లకు హైకోర్టులో, సూప్రిం కోర్టులో ఉరట లభించకపోవడంతో అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన విషయం తెలిసిందే

3 వేలకుపైగా మిల్లుల చిట్టా పరిశీలన.....

ప్రభుత్వం మిల్లింగ్ కోసం కేటాయించిన ధాన్యానికి, మిల్లర్లు తిరిగి అప్పగించిన బియ్యానికి మధ్య ఉన్న తేడాలను నిగ్గుతేల్చే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 300 రైస్ మిల్లుల్లో విజిలెన్స్ బృందాలు తనిఖీలు నిర్వహించాయి. దీనికి తోడు 3 వేలకుపైగా మిల్లులకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి, ధాన్యం కేటాయింపులు ,బియ్యం అప్పగింతల లెక్కలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. గత ప్రభుత్వం హయంలో అర్హత లేకున్న మిల్లులకు సిఎంఆర్ కేటాయింపులపై ప్రధాన ఆరోపణలు ఉన్నాయి. సీఎంఆర్ అప్పగించకున్న ప్రతి సీజన్ లో కోట్లా రూపాయల దాన్యం డిఫాల్టర్ లకు మళ్లి మళ్లి కేటాయింపులో అనాటి ప్రభుత్వ పెద్దల పాత్ర ఉందనేది తెలింది. అధికార యంత్రాంగమే అడిగింది కదా అని అధికారులు, మిల్లర్లతో రాసుకు పుసుకోని తిరుగుతు సిఎంఆర్ రికవరికి ప్రయత్నించక కుంభకోణంలో ప్రధాన పాత్ర పోషించరనే ఆరోపణలు ఉన్నాయి..

అక్రమ ఆస్తుల జప్తుపై ఈడీ దృష్టి.....

సీఎంఆర్ కోసం మిల్లులకు కేటాయించిన దాన్యంను మర అడించకుండానే అమ్ముకున్నారనే వాదనలు ఉన్నాయి. దానికి తోడు బియ్యంను ఎఫ్ సిఐకి ఇవ్వకుండానే అమ్ముకునే వారే వాదనలు లేకపోలేదు. బ్యాంక్ గ్యారంటి లేకపోవడంతో కోట్ల రూపాయాల ప్రభుత్వ ధాన్యంను అమ్ముకుని ఇతర రంగాలలో పెట్టుబడులు పెట్టారని చెప్పాలి. ఎవ్వరి వాటా వారికి రావడంతో అంతా గప్ చీప్ అయ్యారని అందుకే రాష్ట్రంలో కోట్లా రూపాయల సీఎంఆర్ పక్కదారి పట్టిన పెద్దగా పట్టించుకోవడం, రికవరి చేయలేదనేది బహిరంగం రహస్యం.ప్రభుత్వ ధాన్యాన్ని పక్కదారి పట్టించి, ఆ అక్రమ సొమ్ముతో కూడబెట్టిన ఆస్తులపై ఈడీ ప్రత్యేకంగా గురిపెట్టింది. ఈ అక్రమ ఆదాయాన్ని ఎక్కడెక్కడ పెట్టుబడులుగా మళ్లించారనే కోణంలో లోతుగా ఆరా తీస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా సమకూర్చుకున్న ఆస్తులను గుర్తించి, వాటిని జప్తు చేసే దిశగా దర్యాప్తు వేగవంతం కావడంతో రాష్ట్రంలోని రైస్ మిల్లర్ల వర్గాల్లో తీవ్ర ఆందోళన నెలకొంది

సాగులో ఉన్న పాతపట్టా భూములను రక్షించాలి..!



సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ సిరికొండ, ధర్పల్లి సంయుక్త మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సిరికొండ మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పందిమడుగు, చీమన్ పల్లి పాత పంచాయితీ పరిధి గ్రామాలలో గత మూడు తరాలుగా సాగు చేస్తున్న పేదలైన దళిత, బీసీ వర్గాలకు చెందిన పేదలను అటవీ అధికారులు వేదించడం ఆపపాలని ఆయన డిమాండ్ చేశారు. గత మూడు తరాలుగా సాగు చేస్తున్న పేదలైన దళిత బీసీ వర్గాలకు చెందిన పేదల భూములకు ఇదివరకే పాత పట్టా పాస్ బుక్కులు వచ్చాయన్నారు. డిజిటల్ పాస్ బుక్ లు కూడా ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. వాటికి ఇందిరా జల ప్రభ (సి ఎల్ డి పీ) స్కీం కింద విధ్యుద్దికరణ కల్పించి తీస్సపర్ మర్లు అంధిచి, తమ భూములను డెవలప్ చేసి బోరు బావులు వేసినటువంటి భూములలో నేడు అటవీశాఖ అధికారులు సాగుకు అడ్డుపడుతున్నారన్నారు . జెండాలు పాతి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన తెలిపారు . ఇట్టి భూములలో గత మూడు తరాలుగా క్రాఫ్ లోన్స్ తీసుకొని జీవిస్తున్న భూముల పైన ఫారెస్ట్ అధికారుల కవ్వింపు చర్యలను వెంటనే నిలుపుదల చేయుటకై ప్రభుత్వం ఆదేశించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.చీమన్పల్లి, పందిమడుగు పాత గ్రామ పంచాయితీలు అయిన ఈ గ్రామాలు ఏర్పడ్డప్పటినుండి గత వంద సంవత్సరాలుగా దళితులు', గిరిజనేతరులు గిరిజనులు గుడిసెలు వేసుకుని నివాసం ఉంటూ తాతల తండ్రుల నుండి జీవిస్తున్నారన్నారు. మాకు ప్రభుత్వశీ చేసిన2006 అటవీ హక్కుల చట్టం కూడా వర్తిస్తుందని, ఈ విషయాన్ని తమరికి తెలియేనిది కాదన్నారు.కాబట్టి పాత పట్టాలను దృష్టిలో ఉంచుకొని, సాగును దృష్టిలో ఉంచుకొని ఇట్టి భూములపైన అటవీ అధికారుల యొక్క అడ్డంకులు నివృష్టించడాన్ని నిలుపుదల చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.నిరుపేదలైన మాకు న్యాయం చేయాలనీ విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో పి.రామకృష్ణ రాష్ట్ర నాయకులు, ఆర్.రమేష్ ,సిరికొండ – ధర్పల్లి సంయుక్త మండల కార్యదర్శి,ఎస్.సురేష్ జిల్లా నాయకులు లు ప్రసంగించగా బి.బాబన్న ,ఆర్మూర్ డివిజన్ నాయకులు,ఆర్.దామోదర్ ,ఆర్మూర్ డివిజన్ నాయకులు, ఎం.సాయిరెడ్డి ,ఆర్మూర్ డివిజన్ నాయకులు,బి.సర్పంచ్ సాయిలు ,మండల నాయకులు ,కె.ఆశీస్ మండల నాయకులు పాల్గొన్నారు.

ఆగని అక్రమ ఇసుక దందా..!





మద్నూర్, బతుకమ్మ,:కామారెడ్డి జిల్లా మద్నూర్ – డోంగ్లి ఉమ్మడి మండలాల్లో అక్రమ ఇసుక రవాణా ఆగడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలను ధిక్కరిస్తూ రాత్రి వేళల్లో మంజీరా నది పరివాహక ప్రాంతం నుంచి భారీ ఎత్తున ఇసుకను తరలిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు సమర్థవంతంగా చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డోంగ్లి మండలం సిర్పూర్ గ్రామపరిధిలోని మంజీరా నది నుంచి ప్రతిరోజూ దాదాపు పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. రాత్రి 11 గంటల నుంచి తెల్లవారుజామున 6 గంటల వరకు ఈ రవాణా నిరాటంకంగా కొనసాగుతోందని వారు పేర్కొంటున్నారు. గ్రామాలకు ఇసుకను దంప్ చేసిఅక్కడి నుంచి మహారాష్ట్ర,కర్ణాటక రాష్ట్రాలకు టిప్పర్ల ద్వారా కరలిస్తున్నట్లు కూడా ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ రవాణాపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు కనిపించడం లేదని గ్రామస్థులు అంటున్నారు. రెవెన్యూ,పోలీసు శాఖల క్షేత్రస్థాయి అధికారులు ఇంకా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇసుక ఆక్రమరవాణ వసూళ్లపై ఆరోపణలు స్థానికుల వాదన ప్రకారం ఒక్కో ట్రాక్టర్కు వారానికి రూ.3 వేల నుంచి రూ.4 వేల వరకు అక్రమ వసూళ్లు జరుగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. స్థానిక డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం,ఇతర అభివృద్ధి పనుల కోసం ఇసుక తరలిస్తున్నట్టు ప్రచారం చేసుకుని ఆక్రమ రవాణ చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. అలాగే ఇందిరమ్మ ఆళ్ల అవసరమైన అబ్దిదారుల నుంచి ఒక్కో ట్రాక్టర్కు రూ.8.000 వేల నుంచి రూ.9.500 వేల వరకువసూలు చేస్తున్నట్లు చెబుతున్నారు. మహారాష్ట్ర కర్ణాటకకు వెళ్లే ఒక్కో టిప్పర్కు రూ.60 వేల నుంచి రూ.80 వేల వరకు వసూలు చేస్తున్నారని కూడా స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమ ఇసుక రవాణా వల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగడమే కాకుండా పర్యావరణానికి కూడా ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి అక్రమ ఇసుక నిజమైతే బాధ్యులపై రవాణాకు అడ్డుకట్ట వేయాలని ,ఆరోపణలపైకఠిన చర్యలు తీసుకోవాలని ఉమ్మడి మండలాల ప్రజలు కోరుతున్నారు.

సీతానగరిపై శ్రీవారి డోల సేవ..





స్వామివారి ఉత్సవమూర్తులను పల్లకిలో ఉంచి జోడు లింగాల వద్ద గల పంటపం వద్దకు మంగళవాయిద్యాలు, మంగళహారతులతో ఊరేగింపుగా తీసుకొని వచ్చి స్వామి వారి డోలాసేవను కన్నుల పండుగగా నిర్వహించారు.ఇందులో భాగంగా అర్చకులు జోల పాటలు పాడుతూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. తిరుగు ప్రయాణంలో స్వామి వారి పల్లకిని జోడులింగాలకు ఎదురుగా నిలిపి జోడులింగాల దర్శనం చేసుకొన్నారు. హరి హరులను ఒకేచోట దర్శించుకోవడం వల్ల పాపపరిహారం పందుతారని ప్రతిథి. ఉత్సవ దినములలో వర్ణనాతీతమైన రథోత్సవం నేడు నిర్వహించనున్నారు. జిల్లాలో శ్రీ లక్ష్మీ నరసింహుని ఆలయం అత్యంత ప్రసిద్ధి చెందినది. ప్రతి యేటా కార్తీక మాసంలో శ్రీ వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. ఉత్సవాల్లో నిర్వహించే జాతర కు జిల్లా నుండే కాకుండా రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు తరలి వస్తారు. నేడు జరిగే రథోత్సవానికి సుమారు లక్ష మంది హాజరు అయ్యే అవకాశం ఉంది. ఆలయ అర్చకులు జాతర కొరకు అన్ని ఏర్పాట్లు చేశారు.

అలర చంచలమైన ఆత్మలందుండ నీ యలవాటు చేసె నీ వుయ్యాల పలుమార్లు ఉచ్వాస పవనమంధుండ నీ భావంబు దెలిపె నీ వుయ్యాల... ఉయ్యాల అంటూ భక్తి సంకీర్తనలతో ఆలయ ధర్మకర్తలు ఆ దేవదేవుని డోలసేవని ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన లింబాద్రిగుట్టపై కొనసాగుతున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఎనిమిదవ రోజు మంగళవారం సీతానగరిపై ఆలయ పండితులు డోల సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మధుర ఘట్టాన్ని తిలకించిన భక్తజనం ఆనంద పరవశంతో మునిగి తేలారు. స్వామివారి ఆలయానికి పశ్చిమ వైపున ఉన్న జోడు లింగమునకు వెళ్లే దారిలో ఉన్న సీతానగరంలో గల నాలుగు స్తంభాల రాతి మండపంలో డోల సేవ కన్నుల పండువగా నిర్వహించారు. శ్రీ లక్ష్మీ నరసింహ ఉత్సవమూర్తులను పల్లకిలో వేద మంత్రోచ్చారణల నడుమ భాజా భజంత్రీలు మేళతాళాలతో సీతానగరంలోని మండపానికి తీసుకువచ్చి డోల సేవను కన్నుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తి పాటలు పాడుతూ పారవశంలో మునిగిపోయారు. తిరుగు ప్రయాణంలో జోడులింగంలకు ఎదురుగా నిలిపి శ్రీ లక్ష్మీనరసింహుని నుంచి జోడు లింగముల దర్శనం చేసుకున్నారు. హరి హరులను ఒకే చోట దర్శించుకోవడం వల్ల పాప పరిహారం పొందుతారని భక్తుల నమ్మకం.

నేడు రథోత్సవం (జాతర)

ఉత్సవ దినములలో వర్ణనాతీతమైన రథోత్సవం నేడు నిర్వహించడం జరుగుతుంది. జిల్లాలో శ్రీ లక్ష్మీ నరసింహుని ఆలయం అత్యంత ప్రసిద్ధి చెందినది. ప్రతి యేటా కార్తీక మాసంలో శ్రీ వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. ఉత్సవాల్లో నిర్వహించే జాతర కు జిల్లా నుండే కాకుండా రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు తరలి వస్తారు. నేడు జరిగే రథోత్సవానికి సుమారు లక్ష మంది హాజరు అయ్యే అవకాశం ఉంది. ఆలయ అర్చకులు జాతర కొరకు అన్ని ఏర్పాట్లు చేశారు.

కృష్ణా జలాల తరలింపుపై సీఎం వైఖల్యం

న్యాయబద్ధమైన మార్గంలో నీటి పంపకాలు చేసుకుంటేనే ఇరు రాష్ట్రాల మధ్య స్నేహపూర్వక సంబంధాలు బలంగా కొనసాగుతాయన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్ డీఏ కూటమిలో భాగస్వాములుగా ఉన్నామని ఏపీ ప్రభుత్వం తెలంగాణ వనరులను కొల్లగొడుతామంటే రెండు రాష్ట్రాల మధ్య సంబంధాలు చెడిపోతాయన్నారు. ఇరు రాష్ట్రాల ప్రజల మధ్య సత్సంబంధాలు దెబ్బతినకుండా ఉండాలంటే, కృష్ణా జలాల పంపిణీ అత్యంత సామరస్య పూర్వకంగా, నిబంధనల ప్రకారమే జరగాలని అన్నారు.

అంబం అక్షరాలు పుస్తకం అవిష్కరణ

ఇదే వేదికపై కథా రచన విభాగంలో తృతీయ బహుమతి సాధించిన అంబం పాఠశాలకు చెందిన విద్యార్థిని జీడి శరణ్యను నిర్వాహకులు మెమెంటో,శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బొద్దు భరద్వాజ్ ఆచార్య ఎల్లూరి శివారెడ్డిమాజీ ఉపకులపతి కే.వై. రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ దారి కబ్జా చేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి..

– ప్రజావాణిలో పిర్యాదు చేసిన కాలనీవాసులు...

రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండలంలోని జేయన్సీ కాలనీలో ప్రభుత్వ పాఠశాల వెనకాల వాటర్ ట్యాంక్ దగ్గర గల ప్రజా అవసరాల కోసం వాడుతున్న ప్రభుత్వ రహదారిని దర్జీ మారుతి అనే వ్యక్తి కబ్జా చేసి ప్రహరీ నిర్మాణం చేపడుతున్నాడని కాలనీవాసులు పేర్కొన్నారు. ఈ రహదారి పైనే కాలనీవాసులు నిరంతరం రాకపోకలు కొనసాగించేవారని, కావున రహదారి పై నిర్మిస్తున్న ప్రహరి నిర్మాణాన్ని తొలగించి కాలనీవాసుల అవసరం నిమిత్తం దారిని బాగు చేసి సిసి రోడ్డు వేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ జేయన్సీ కాలనీవాసులు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేసి వినతిపత్రం అందజేశారు.

మున్సిపల్ కార్యాలయాన్ని తరలించవద్దు





ఆర్టిసీ బస్సులను పాత బస్టాండుకు పునరుద్ధరించాలి

ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్

ఆర్మూర్, బతుకమ్మ:మున్సిపల్ కార్యాలయాన్ని తరలించవద్దని ఈఆర్ పౌం డేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ కోరారు. సోమవారం ముందుగా ఆర్మూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం పాత బస్టాండ్ ప్రాంతంలో పాదయాత్ర చేసుకుంటూ చిరు వ్యాపారులను,దుకాణాదారులను కలిసి సమస్యలను తెలుసుకున్నారు. దుకాణదారులు,చిరు వ్యాపారులు వారి సమస్యలను ఈఆర్ పౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజుకు మున్సిపల్ కార్యాలయాన్ని తరలించవద్దంటూ కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ మీడియాతో మాట్లాడుతూ...ముఖ్యంగా పాత బస్టాండ్ సమీపంలోని మున్సిపల్ కార్యాలయాన్ని తరలించవద్దని కోరారు.బస్సులను పాత బస్టాండ్ కు తిరిగి నడపాలన్నారు. బస్సులు రాకపోవడంతో ఇక్కడే కొన్నేళ్లుగా దుకాణాలను ఏర్పాటు చేసుకున్న వ్యాపారస్తులు, చిరు వ్యాపారులకు కస్టమర్లు తగ్గుతున్నారని చెప్పారు. ఫలితంగా చిరు వ్యాపారులు,బంగారు ఆభరణాల తయారీదారులు,పూలు,పండ్లు,టీ స్టాల్ నిర్వాహకులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. అలాగే ఆటో డ్రైవర్లకు ప్రయాణికులు లేక జీవనోపాధి దెబ్బతింటుందన్నారు. పాత బస్టాండ్ ప్రాంతంలో మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టాలన్నారు. పరిధిలోని ప్రదేశాల్లో పారిశుధ్యం,రోడ్ల నిర్వహణ మెరుగుపరచాలని. పాత బస్టాండ్ లోని రోడ్లపై గరుకైన రాళ్లు తొలగించి,గుంతలను పూడ్చి వేయించాలన్నారు. పాత బస్టాండ్ చుట్టూ మల్టీ లెవెల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని.. పంత్ రోడ్డు,చిన్న బజార్,పోచమ్మ గుడి ప్రాంతాలను అభివృద్ధి చేయాలని.. గోల్ బంగ్లా నుండి పర్మిట్ బైపాస్ కు ప్రత్యామ్నాయ రహదారిని పరిశీలించాలని కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే సమస్యల పరిష్కారానికి ప్రజలకు మద్దతుగా నిలుస్తామన్నారు. అలాగే చేనేత కార్మికులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు.
చేనేతరంగాన్ని,చేనేత కార్మికులను ప్రోత్సహించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. తాము చేపట్టిన పాదయాత్రను జయప్రదం చేసిన అందరికీ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ వెంట ఫౌండేషన్ సభ్యులు అర్షుల్ సురేష్ ,రామ్ ప్రసాద్,నూకల శేఖర్,గడ్డం కృష్ణారెడ్డి,దోమల శ్రీనివాస్,ఈరవత్రి సురేందర్,ఇస్తాకుద్దిన్,టైలర్ వినోద్,కాకతీయ శ్రీను,నారా గౌడ్,ఓమ్ ట్రేడర్స్ గంగా మోహన్,రజనీష్ కిరాడ్,విటోబా శేఖర్,కర్తన్ నవీన్,అబ్దుల్ అలీమ్,బ్యాంకు నవీన్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు

కామారెడ్డి మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలుగా ఆకుల కల్పన



గాంధారి, బతుకమ్మ: కామారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా గాంధారి మండల కేంద్రానికి చెందిన ఆకుల కల్పన నియమితులయ్యారు. ఈ మేరకు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ గాంధీభవన్ లో నియామక పత్రాన్ని సోమవారం అందచేశారు. గాంధీ భవన్ లో ఆకుల కల్పనకు రాష్ట్ర అధ్యక్షురాలిచే నియామక పత్రం అందచేసిన కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్,ఎల్లారెడ్డి నియోజక వర్గ మహిళా కాంగ్రెస్ నాయకురాలు అరుణ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు,గాంధారి మాజీ ఎంపిపి ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .తన పై ఎంతో నమ్మకం ఉంచి కామారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమించినందుకు కాంగ్రెస్ శ్రేణులకు ఆకుల కల్పన ధన్యవాదములు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు జిల్లాలో మహిళా కాంగ్రెస్ పటిష్టతకు కృషి చేస్తానని అన్నారు. సభ్యత్వం నమోదుతో పాటు పార్టీ కార్యక్రమా లను ప్రజల్లోనికి తీసుకెళ్తానన్నారు. తనను కామారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ,ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు,జూకల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత్ రావు,ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్,జిల్లాకు చెందిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు.

10వ తరగతి ఫీజు పేరుతో ప్రైవేట్ యాజమాన్యాల 'పగటి దోపిడీ'

టీజీవీపీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ భుజంగరావుకి వినతి



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : ప్రభుత్వ నిబంధనల ప్రకారం 10వ తరగతి బోర్డు పరీక్ష ఫీజు కేవలం ?125 మాత్రమేనని, కానీ "స్టార్ వరల్డ్" పాఠశాల ?1,500, "శ్రీ చైతన్య" పాఠశాల ?800 చొప్పున, మరికొన్ని పాఠశాలలు ?2,000 వరకు వసూలు చేస్తూ తల్లిదండ్రులను నిలువునా దోచుకుంటున్నాయని టిజీవీపి అధ్యక్షులు బొబ్బిలి కళ్యాణ్ అన్నారు.ఈ అక్రమ వసూళ్లపై టీజీవీపీ నాయకులు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలను నిలదీయగా, "టెస్ట్ పరీక్షలకు, ఏ4 సైజ్ పేపర్లకు ఖర్చయిందని, అందుకే ఆ స్థాయిలో ఫీజులు తీసుకుంటున్నాం" అంటూ యాజమాన్యాలు నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చాయని కళ్యాణ్ మండిపడ్డారు. మరి అదంతా ట్యూషన్ ఫీజులోనే వసూలు చేస్తారు కదా, మళ్లీ 10వ తరగతి పరీక్ష ఫీజు పేరుతో ఈ అదనపు దోపిడీ ఏంటి? అని ఆయన ప్రశ్నించారు.దీనిపై అదనపు కలెక్టర్ భుజంగరావు కు ఫిర్యాదు చేయగా సానుకూలంగా స్పందించారు. అక్రమ ఫీజు వసూళ్లకు పాల్పడుతున్న పాఠశాలలపై తక్షణమే విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారికి ఆదేశాలు జారీ చేశారు. అదనంగా వసూలు చేసిన ఫీజును తల్లిదండ్రులకు తిరిగి ఇప్పించాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని కళ్యాణ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నైతిక్, సూరజ్, రాజేష్, నితీష్ తదితరులు పాల్గొన్నారు

పీఎం రాహత్ ను సద్వినియోగం చేసుకోవాలి.

నస్రుల్లాబాద్ ఎస్సై సాయికృష్ణ.

బాన్సువాడ బతుకమ్మ : రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు తక్షణ వైద్య సహాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం రహత్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నస్రుల్లాబాద్ ఎస్సై సాయికృష్ణ సూచించారు. ఈ పథకం ద్వారా అర్హులైన రోడ్డు ప్రమాద బాధితులకు గరిష్టంగా రూ.1.5 లక్షల వరకు, ఏడు రోజుల పాటు నగదు రహిత వైద్య చికిత్స పొందే అవకాశం ఉందని తెలిపారు.

469 ఆసుపత్రుల్లో చికిత్సకు అవకాశం.

తెలంగాణ రాష్ట్రంలో పీఎం రహత్ పథకం కింద 469 ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు నమోదైనట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయని సాయికృష్ణ పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారకుండా, సకాలంలో వైద్యం అందించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని వివరించారు.

ప్రమాద బాధితులను వెంటనే ఆసుపత్రికి తరలించాలి.

రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు బాధితులను ఆలస్యం చేయకుండా సమీపంలోని అర్హత కలిగిన ఆసుపత్రికి తరలించాలని ఎస్‌హెచ్‌ఓ సూచించారు. ఆసుపత్రిలోని సిబ్బందిని సంప్రదించి పీఎం రహత్ పథకం కింద చికిత్స అందించేలా చూడాలని కోరారు. అత్యవసర సహాయం కోసం 112 నంబర్‌కు కాల్ చేయాలని తెలిపారు.పథకానికి సంబంధించిన నిబంధనలకు లోబడి అర్హులైన బాధితులకు



నగదు రహిత వైద్య చికిత్స అందుతుందని, ఈ విషయంపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని సాయికృష్ణ విజ్ఞప్తి చేశారు.

శివాజీ బీడీ కంపెనీ యాజమాన్యం బ్రాంచ్‌లు తెరిచి కార్మీకులకు పని కల్పించాలి

నందిపేటలో ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ అధ్వర్యంలో ర్యాలి

నందిపేట్, బతుకమ్మ శివాజీ బీడీ ఫ్యాక్టరీ యాజమాన్యం వెంటనే బ్రాంచ్ లు తెరిచి బీడీ కార్మికులకు పని కల్పించాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం నందిపేట్ మండల కేంద్రంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈరోజు నందిపేట మండల కేంద్రంలో భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ మాట్లాడుతూ బీడీ కార్మికుల సమస్యలైన పని దినాల పెంపుదల .రోజుకు 1000 బీడీలకు నెలకు 26 రోజులు పని కల్పించాలని, కానీ కార్మికులకు నెలకు 8 రోజులు మాత్రమే పని ఇవ్వడం వలన బీడీ కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. యాజమాన్యం పని ఇవ్వని రోజులకు కూలి కట్టి ఇవ్వాలని, 1000 బీడీలకు సరిపోయేంత మంచి తునికాకు ఇవ్వాలన్నారు. బీడీలు చాట్ చేసే పద్ధతి మానుకోవాలని, చాట్ చేసిన బీడీలను కార్మికులకె వాపస్ ఇవ్వాలన్నారు. చాట్ చేసిన బీడీలకు కూలీలు కట్టివ్వాలన్నారు. బ్రాంచీలలో గల నాన్ పిఎఫ్ కార్మికులందరికీ పిఎఫ్ నెంబర్లు ఇవ్వాలన్నారు. కార్మికుల





సమస్యలు పరిష్కరించేంత వరకు ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు డి.రాజేశ్వర్, జిల్లా నాయకులు పి.సాయారెడ్డి ,బీడీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

ప్రజావాణికి 131 ఫిర్యాదులు



నిజామాబాద్ అర్బన్ , బతుకమ్మ : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 131 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లతో పాటు డీఆర్ఓ గీత, డీఆర్డీఓ సాయన్న, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, బోధన్ ఏసీపీ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

మైనారిటీ ఫంక్షన్ హాల్ పునరుద్ధరణకు నిధులు మంజూరు చేయాలి

శిథిలావస్థలో ఉన్న షాదీఖానాను పరిశీలించాలని ఆర్డీఓకు బీఆర్ఎస్ నాయకుల వినతి.

షాదీఖానాను సందర్శించి పరిస్థితిని పరిశీలిస్తానన్న ఆర్డీఓ.



బాన్సువాడ బతుకమ్మ : బాన్సువాడ పట్టణంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్ (షాదీఖానా) శిథిలావస్థకు చేరిందని, దాని పునరుద్ధరణకు రూ. 25 నుంచి రూ. 30 లక్షల వరకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.సోమవారం బాన్సువాడలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీఓకు ఫొటోలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు షాదీఖానా దుస్థితిని వివరించి, ఆర్డీఓ స్వయంగా సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించాలని కోరారు.మైనారిటీ ఫంక్షన్ హాల్‌ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు షేక్ అక్బర్, మహమ్మద్ ఇషాక్, బాడీ శీను, అబ్దుల్ ఖాదర్, మక్కూల్, అఫ్జల్, రమేష్ యాదవ్, సొహైల్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

ఆలూరు సబ్‌స్టేషన్‌కు కుర్చీల వితరణ చేసిన విడిసీ



అలూర్, బతుకమ్మ: ఆలూరు మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌కు గ్రామ వీడీసీ ఆధ్వర్యంలో కుర్చీలను వితరణ చేశారు.ఈ సందర్భంగా వీడీసీ సభ్యులు మాట్లాడుతూ.. సబ్‌స్టేషన్‌కు కుర్చీల వితరణ చేయడంతో పాటు, సిబ్బందికి ఉపయోగపడేలా అవసరమైన పైప్‌లైన్ నిర్మాణం, దిమ్మెల నిర్మాణ పనులను కూడా వీడీసీ ఆధ్వర్యంలో చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వీడీసీ సహకారానికి విద్యుత్ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షులు కళ్లెం మోహన్ రెడ్డి, వార్డు సభ్యులు ప్రవీణ్, లైన్‌మెన్లు గంగాధర్, నరేష్, అజయ్ కుమార్, వీడీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో మృతి చెందిన కుటుంబానికి రూ.8 లక్షల పరిహారం అందచేత



అలూర్, బతుకమ్మ:ఆలూరు మండలంలోని గగుపల్లి గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన అరుణ్ కుమార్ కుటుంబానికి విద్యుత్ శాఖ అధికారులు రూ.8 లక్షల పరిహారం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గంగాధర్ మాట్లాడుతూ.. అరుణ్ కుమార్ మృతి ఆ కుటుంబానికి తీరని లోటని, కుటుంబ పెద్దను కోల్పోయి దుఃఖంలో ఉన్న బాధిత కుటుంబానికి రూ.8 లక్షల ఆర్థిక సహాయం అందించడం కొంత ఊరటనిస్తుందన్నారు. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి పరిహారం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి గ్రామ ప్రజలు, గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ అండగా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్ యాజమాన్యాల అక్రమాలపై వెంటనే చర్యలు తీసుకోవాలి

ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి కటారి రాములు



నిజామాబాద్ సిటి, బతుకమ్మ:ఖజిల్లాలోని రైస్ మిల్లుల యాజమాన్యాలు రైతులు,కార్మికులు ,ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న అక్రమాలపై జిల్లా యంత్రాంగం సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ (ఆర్ఎస్పీ) జిల్లా కార్యదర్శి కటారి రాములు డిమాండ్ చేశారు. సోమవారం పార్టి జిల్లా కార్యాలయంలో కటారి రాములు మాట్లాడుతూ... రైస్ మిల్లర్లు, దళారులు మిలాఖాత్ అయి వడ్ల ధరను తగ్గిస్తున్నారని ఆరోపించారు.రైస్ మిల్లులలో తూకాల్లో అవకతవకలు,నాణ్యత పేరుతో అధిక కోతలు విధించడం,రైతులకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడం,కార్మికులకు కనీస వేతనాలు చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించ కపోవడం వంటి ఫిర్యాదుల నిరంతరం వెలుగు లోకి వస్తున్నాయని అన్నారు. ఇలాంటి అక్రమాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతుండగా,కార్మికులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపా రు.రైస్ మిల్లుల నిర్వహణలో ప్రభుత్వం నిర్ణయిం చిన నిబంధనలు,పౌరసరఫరాల శాఖ మార్గదర్శకాలు కార్మిక చట్టాలను ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లాలోని అన్ని రైస్ మిల్లులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆయన కోరారు. అక్రమాలకు పాల్పడుతున్న మిల్లుల లైసెన్సులను రద్దు చేయడంతో పాటు బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రైతులకు జరిగిన నష్టాన్ని వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించి రైతులకు న్యాయం జరిగేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా ప్రయోజనాలను కాపాడడంలో ప్రభుత్వం విఫలమైతే రైతులు,కార్మిక సంఘాలతో కలిసి ఆర్ఎస్పీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని కటారి రాములు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గోపాల్ సింగ్ ఠాగూర్,సూర్య పాల్ లు పాల్గొన్నారు

రైస్ మిల్ యాజమాన్యాల అక్రమాలపై వెంటనే చర్యలు తీసుకోవాలి



ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి కటారి రాములు

నిజామాబాద్ సిటి, బతుకమ్మ: జిల్లాలోని రైస్ మిల్లుల యాజమాన్యాలు రైతులు,కార్మికులు ,ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న అక్రమాలపై జిల్లా యంత్రాంగం సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ (ఆర్ఎస్పీ) జిల్లా కార్యదర్శి కటారి రాములు డిమాండ్ చేశారు. సోమవారం పార్టి జిల్లా కార్యాలయంలో కటారి రాములు మాట్లాడుతూ... రైస్ మిల్లర్లు, దళారులు మిలాఖాత్ అయి వడ్ల ధరను తగ్గిస్తున్నారని ఆరోపించారు.రైస్ మిల్లులలో తూకాల్లో అవకతవకలు,నాణ్యత పేరుతో అధిక కోతలు విధించడం,రైతులకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడం,కార్మికులకు కనీస వేతనాలు చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించకపోవడం వంటి ఫిర్యాదుల నిరంతరం వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. ఇలాంటి అక్రమాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతుండగా,కార్మికులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.రైస్ మిల్లుల నిర్వహణలో ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనలు,పౌరసరఫరాల శాఖ మార్గదర్శకాలు కార్మిక చట్టాలను ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లాలోని అన్ని రైస్ మిల్లులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆయన కోరారు.అక్రమాలకు పాల్పడుతున్న మిల్లుల లైసెన్సులను రద్దు చేయడంతో పాటు బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు



చేయాలని రైతులకు జరిగిన నష్టాన్ని వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించి రైతులకు న్యాయం జరిగేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా ప్రయోజనాలను కాపాడడంలో ప్రభుత్వం విఫలమైతే రైతులు,కార్మిక సంఘాలతో కలిసి ఆర్ఎస్పీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని కటారి రాములు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గోపాల్ సింగ్ ఠాగూర్,సూర్య పాల్ లు పాల్గొన్నారు

డిచ్ పల్లి ట్రాన్స్ పార్మర్ల మరమ్మత్తు కేంద్రం మోడల్ గా నిలువాలి

. . . మూడవ ట్రాన్సపార్మర్ల రిపేర్ సెంటర్ ను ప్రారంభించిన సిఎండి వరుణ్ రెడ్డి

నిజామాబాద్, బతుకమ్మ:డిచ్ పల్లి సబ్ స్టేషన్ లో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి ట్రాన్స్ఫార్మర్ల మరమ్మత్తు కేంద్రాన్ని టిజిఎన్ పిడిసిఎస్ సిఎండి కే వరుణ్ రెడ్డి ప్రారంభించారు. సోమవారం డిచ్ పల్లిలో నూతన ట్రాన్స్ పార్మర్ల మరమ్మత్తు కేంద్రంను ప్రారంభించిన సిఎండి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ... డిచ్ పల్లి డివిజన్ పరిధిలోనీ మోపాల్, డిచ్ పల్లి, ధర్పల్లి, సిరికొండ మండల ప్రాంతాలలోని ట్రాన్స్ పార్మర్లు మరమ్మత్తు కేంద్రానికి తరలించడానికి దూరాన్ని తగ్గించడానికి డిచ్పల్లి 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం ప్రాంగణంలో విద్యుత్ నియాత్రికల మరమ్మత్తు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. రైతుల సౌకర్యార్థం ట్రాన్స్ పార్మర్ల రిపేర్ సెంటర్ ను రూ. 75 లక్షల వ్యయంతో నిర్మించి యంత్ర పరికరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇది ఒక మోడల్ ట్రాన్స్ఫార్మర్ల మరమ్మత్తు కేంద్రంగా ఉండాలని కంపెనీలో ఇది మూడవ డిపార్ట్మెంటల్ మరమత్తు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. సిఎండి తో పాటు డైరెక్టర్ ఆపరేషన్ మధుసూదన్, ఆపరేషన్ చీఫ్ ఇంజనీర్ అశోక్ కుమార్, నిజామాబాద్ ఎస్ ఈ పివి రాజేశ్వరరావు, డిఇ ఎం ఆర్ టి అండ్ కన్స్ట్రక్షన్ వెంకటరమణ, హరిచంద్ర , మమ్మద్ ముక్తార్ ,రఘు ,ఏ డి ఈ లుక నట్రాజ్ అశోక్, తోట రాజశేఖర్ ,సాయి తేజ, ఏ ఇ లు గంగారాం, లక్ష్మణ్, కాశీనాథ్ లు పాల్గొన్నారు.

పూలాంగ్ ఇండోర్ సబ్ స్టేషన్ పనులను పరిశీలించిన సిఎండి....

నిజాంబాద్ నగరంలోని పులాంగ్ రైతు బజార్ లో



నిర్మాణంలో ఉన్న ఇండోర్ సబ్ స్టేషన్ పనులను సీఎండి కే వరుణ్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా త్వరితగతన పనులు వచ్చే నెల డిసెంబర్ లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు

పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం..

– నూతన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ...

రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా రుద్రూర్ మండలంలోని రాణంపల్లి గ్రామంలో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కొరకు గ్రామ సర్పంచ్ కొండలవాడి శంకర్ సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. అర్హులైన పేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకొని, ఇళ్ల నిర్మాణాలను నిబంధనల ప్రకారం చేపట్టాలని సూచించారు. సొంతింటి కల నెరవేరుతున్న నేపథ్యంలో లబ్ధిదారుల కుటుంబంలో ఆనందం కనబడుతోందన్నారు. అర్హులైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం దశలవారీగా రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ మోహన్, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు తోట సంగయ్య, నాయకులు నెరుగంటి బాలరాజు, షాదుల్, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



దుర్కి చౌరస్తాలో ఎక్స్‌ప్రెస్ బస్సుల నిలుపుదలకు అంగీకారం

ఆర్టీసీ డిపో మేనేజర్ కు అంబేద్కర్ సంఘం నాయకుల సన్మానం.

బాన్సువాడ, బతుకమ్మ : కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండలంలోని దుర్కి చౌరస్తా వద్ద ఎక్స్‌ప్రెస్ బస్సులను నిలిపేందుకు అంగీకరించిన బాన్సువాడ ఆర్టీసీ డిపో మేనేజర్ రవికుమార్‌ను బాన్సువాడ డివిజన్ అంబేద్కర్ సంఘం నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు ఘనంగా సన్మానించారు.

. . . ప్రయాణికుల సౌకర్యార్థం మూడు ఎక్స్‌ప్రెస్ బస్సులు.

దుర్కి చౌరస్తా పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు ఎక్స్‌ప్రెస్ బస్సులు నిలవకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు రూరల్ సీఐ తిరుపతయ్య చొరవ తీసుకున్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులను పోలీస్ కార్యాలయానికి పిలిపించి, బాన్సువాడ ఆర్టీసీ డిపో మేనేజర్



రవికుమార్‌తో చర్చలు జరిపించారు. ఈ సందర్భంగా ప్రయాణికుల సౌకర్యార్థం దుర్కి చౌరస్తా వద్ద మూడు ఎక్స్‌ప్రెస్ బస్సులను నిలిపేందుకు డిపో మేనేజర్ అంగీకరించారు. ఈ బస్సులు నిజామాబాద్, బోధన్ మార్గాల్లో ప్రయాణికులకు సేవలు అందించనున్నాయి.

. . . సమస్య పరిష్కారానికి కృషి చేసిన వారికి సన్మానం.

చర్చల ద్వారా సమస్యకు పరిష్కారం చూపిన రూరల్ సీఐ తిరుపతయ్య, డిపో మేనేజర్ రవికుమార్‌కు అంబేద్కర్ సంఘం నాయకులు, సర్పంచులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం



డిపో మేనేజర్ రవికుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ డివిజన్ అంబేద్కర్ సంఘం నాయకులు బంగారం మైసయ్య, ఎన్. నర్సింలు, దేశాయిపేట ప్రశాంత్ కుమార్, మన్నె చిన్న సాయిలు, కోరే బాలయ్య, దుర్కి గ్రామ సర్పంచ్ నారా గౌడ్, బస్వాయిపల్లి సర్పంచ్ షేక్ ఖాజా, దుర్కి ఉప సర్పంచ్ ఫెరోజ్, రాంపూర్ నాయకులు మోహన్ రెడ్డి, కుర్మ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్ల స్కూల్ విద్యార్థులకు కంటి పరీక్షలు, ఉచితంగా కంటి అద్దాలు అందజేత

ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణ చారి



ఏర్గట్ల,బతుకమ్మ:పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏర్గట్ల విద్యార్థులకు మోర్తాడ్ మండల ప్రభుత్వ కంటి వైద్యాధికారి గురు రాజ్ కంటి పరీక్షలు నిర్వహించారు.ఇట్టి సందర్భంలో డాక్టర్ గురు రాజ్ మాట్లాడుతూ పాఠశాలవిద్యార్థులు ఎక్కువగా ఫోన్ చూడడం వల్ల,కొన్ని జెనెటిక్ ప్రాబ్లం వల్ల దృష్టి లోపాలు కలుగుతాయని,ప్రతి మూడు నెలలకొకసారి కంటి పరీక్షలు నిర్వహించుకోవాలని తెలిపాడు.దాదాపు ఏడుగురు విద్యార్థులకు దృష్టి లోపాలు ఉన్నాయని, వారికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడమే కాకుండా కంటి అద్దాలు అందజేయడం జరుగుతుందని ఏర్గట్ల పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణచారి తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మునురుద్దిన్, ప్రసాద్,సమిత, విజయకుమార్, రాజానరసయ్య, గంగాధర్,ప్రవీణ్ శర్మ, జ్యోతి,ట్వింకిల్ కుమార్, రిషిక,లితిక, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పోలీసుల అవగాహన సదస్సు

యువత చెడు వ్యసనాలకు, సైబర్ నేరాలకు దూరంగా ఉండాలి

పట్టణ సీఐ తుల శ్రీధర్

బాన్సువాడ, బతుకమ్మ : జిల్లా పరిషత్ హై స్కూల్ పాత బాన్సువాడ లో సోమవారం పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. యువత పెడదారి ప్రేమలు మోసాలు మైనర్ డ్రైవింగ్,మాదక ద్రవ్యాల నిర్మూలన సైబర్ నేరాలు, మైనర్ల పై జరుగు నేరాలు తీసుకోవలిసిన జాగ్రత్తలు వివిధ సామజిక అంశముల పై కామారెడ్డి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎం.రాజేష్ చంద్ర ఐపీయస్ ఆదేశాల మేరకు బాన్సువాడ పట్టణ సిఐ తులా శ్రీధర్ ఆధ్వర్యంలో పోలీస్ కళా బృందంచే అవగాహనా కార్యక్రమం సైబర్ నేరాల టోల్ ఫ్రీ నం 1930, మాదక ద్రవ్యాల టోల్ ఫ్రీ నం 1908, షి టీమ్ నం 8712686094 అత్యవసర సమయంలో అన్ని ఎమ్మార్జెనేసిల కొరకు డైల్ 112 కాల్ చేయాలని ఇన్స్టాగ్రామ్ ఫేస్ బుక్ సోషల్ మీడియా తో జాగ్రత్త గా ఉండాల ని మంచి లక్ష్యం తో చదువు కోవాలని ఏచిన్న పొరపాటు చేసిన జీవితాలు నాశనం అవుతాయని తల్లి తండ్రులు అధ్యాపకులు చెప్పినట్టు వినాలని ఎవరిని నమ్మి మోసపోవద్దని మూఢ నమ్మకాలు నమ్మ వద్దు టెక్నాలజీ సైన్స్ ను నమ్మాలని ఎటువంటి చిన్న నేరాలకు పాల్పడవద్ద ని పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్, రామంచ తిరుపతి హెడ్ కానిస్టేబుల్స్ శేషారావు, పి సి .ప్రభాకర్ మాటలు పాటలు ద్వారా కార్యక్రమం చేయడమైనది. ఈ కార్యక్రమంలో బాన్సువాడ షి టీమ్ పని తీరు మహిళాల కు రక్షణ పట్ల పని చేయు విధానం ఫోక్సో కేసులు గురించి మైనర్ నేరాల పై పి సి.అనిల్, డబ్ల్యూ పిసి. పార్వతి వివరించారు. పాఠశాల హెడ్ మాస్టర్. విజయ్



కుమార్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని లు పాల్గొన్నారు.

ఏర్గట్ల స్కూల్ విద్యార్థులు రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యవసాయ క్షేత్ర సందర్శన

ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణ చారి



ఏర్గట్ల,బతుకమ్మ:పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏర్గట్ల మండల కేంద్రానికి చెందిన విద్యార్థులు ఇండస్ట్రియల్ టూర్ లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొమరగిరి కృష్ణ చారి తెలిపారు.పాఠశాలలో 9 మరియు 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు అగ్రికల్చర్ కోర్సులో ప్రతి సంవత్సరం తెలంగాణలోని ముఖ్యమైన వ్యవసాయ క్షేత్ర సందర్శన చేయడం జరుగుతుందని అన్నారు.అక్కడ ఎలా పంటలు పండిస్తున్నారో శాస్త్రవేత్తలను అడిగి తెలుసుకోవడం మొదలైన విషయాలను గూర్చి విద్యార్థులు తెలుసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఈ వ్యవసాయ క్షేత్ర సందర్శన వల్ల జరుగుతుందని పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణాచారి తెలిపాడు.పీఎం శ్రీ పథకంలో భాగంగా విద్యార్థుల జ్ఞానాభివృద్ధికి ఇలాంటి సందర్శనలు ఉపయోగపడతాయని తెలిపారు.వ్యవసాయ క్షేత్రంలో విద్యార్థులు అడిగిన అనేక ప్రశ్నలకు అక్కడి శాస్త్రవేత్తలు చక్కని సమాధానాలు ఇచ్చారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, రాజనర్సయ్య,రిషిక, గంగాజల,ఏర్గట్ల పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

మైనార్టీ రెసిడెన్సియల్ గురుకుల పాఠశాల హాస్టల్ వార్డెన్ పై చర్యలు తీసుకోవాలి..

– మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని విద్యార్థులు ఆందోళన...

– నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదు..

– (ఏ.ఐ.ఎస్.బి) ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్...

కోటగిరి, బతుకమ్మ న్యూస్ : కోటగిరి మండలం కేంద్రంలో ఉన్న మైనార్టీ రెసిడెన్సియల్ గురుకుల పాఠశాల బాయ్స్ హాస్టల్లో ఉన్న విద్యార్థులు ఆకలి కేకలతో అలమటిస్తున్నారని (ఏ.ఐ.ఎస్.బి) ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ రెసిడెన్సియల్ గురుకుల విద్యార్థుల కోసం కోట్లది రూపాయలు ఖర్చు పెడుతున్న విద్యార్థులు మాత్రం అర్ధాకలితో కడుపు నింపుకోవాల్సిన పరిస్థితులే కొన్ని ఇక్కడ దర్శనం



ఇస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా సోమవారం నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశామన్నారు. తాజాగా కోటగిరిలో ఉన్న మైనార్టీ రెసిడెన్సియల్ గురుకుల బాయ్స్ హాస్టల్ విద్యార్థులు తమకు మెనూ ప్రకారం భోజనం పెడుతలేరని, పప్పు లేని సాంబారులో నీళ్లు కలిపి ఉడికి ఉడకని అన్నంతో విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్నారని పేర్కొన్నారు. ఉదయం టిఫిన్ లో కూడా నీళ్లు కలిపిన చక్కిని పెడుతున్నారని, వారానికి ఇచ్చే గ్రుడ్లు, స్నాక్స్, చికెన్ కూడా సక్రమంగా ఇస్తాలేరన్నారు. వార్డెన్ ను ఇదేమిటి అని ప్రశ్నించే విద్యార్థులకు తీసిలు ఇచ్చి మీ ఇంటికి పంపిస్తామని బెదిరిస్తున్నారని కొందరు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారని ఆయన అన్నారు. అదేవిధంగా జిల్లా మైనార్టీ రెసిడెన్సియల్ అధికారులు ఉన్నపటికి ఆయా మండలలో ఉన్న మైనార్టీ రెసిడెన్సీ గురుకుల బాయ్స్ & గర్ల్స్ పాఠశాలలో జిల్లా ఉన్నత అధికారుల పర్యవేక్షణ మాత్రం కరువైనట్టుగా తెలుస్తుందన్నారు. కావున వెంటనే జిల్లా ఉన్నత అధికారులు, జిల్లా మైనార్టీ రెసిడెన్సీ గురుకుల పాఠశాల అధికారులు స్పందించి ఈ వార్డెన్ పై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు.

పోలీస్ ప్రజావాణికి 33 ఫిర్యాదులు

నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సోమవారం ప్రజావాణి కార్యక్రమంలోఫిర్యాదుదారుల నుండి 33 అర్జీలను స్వీకరించారు.ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల ఎస్.ఐ, సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేశారు.
ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని సీపీ తెలిపారు.



ప్రజావాణిలో ఆరు ఫిర్యాదుల స్వీకరణ...

రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం ఆరు ఫిర్యాదులు స్వీకరించినట్లు ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇందులో పంచాయతీరాజ్ –1, రెవెన్యూ – 2, హౌసింగ్ – 3 ఫిర్యాదులు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరిస్తారని ఆయన తెలిపారు.



విఠలేశ్వర ఆలయంలో దాత్రి నారాయణ కళ్యాణం...



రుద్రూర్, బతుకమ్మ : రుద్రూర్ మండల కేంద్రంలోని శ్రీ విఠలేశ్వర స్వామి ఆలయంలో సోమవారం దాత్రి నారాయణ కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసం వేడుకల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. ఉసిరి (ధాత్రి), తులసి మొక్కలకు అర్చకులు ప్రత్యేకంగా అభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించి పట్టువస్త్రాలు, పూలమాలలతో సుందరంగా అలంకరించారు. అనంతరం దాత్రి నారాయణుడి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. ఈ పూజ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప దయతోనే ఎమ్మెల్యేగా ఎన్నిక

అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : అయ్యప్ప దయతోనే తాను ఎమ్మెల్యేగా గెలిచానని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ స్పష్టం చేశారు. నగరంలోని ఏడవ డివిజన్ లో , మాక్లూర్ మండలం మాదాపూర్ లో అయ్యప్ప పడిపూజ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇందూరులో అయ్యప్ప మాలాధారులు పెరుగుతున్నారన్నారు. యువత భక్తి మార్గం వైపు నడుస్తున్నారని పేర్కొన్నారు. 41 రోజుల మండల దీక్ష మనిషిలో ఆధ్యాత్మిక చింతన, క్రమశిక్షణ, సాత్విక ఆహారం వైపు నడిపిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో ఏడవ డివిజన్ కార్పొరేటర్ శ్రావణ్ కుమార్, రాజేష్ స్వామి, అనిల్ స్వామి, రఘువీర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాల పరామర్శ



భీమ్ గల్, బతుకమ్మ :మండలం గోనుగొప్పుల గ్రామంలో పలు భాధిత కుటుంబాలను మాజీ డీసీసీ ప్రెసిడెంట్ మానాల మోహన్ రెడ్డి సోమవారం పరామర్శించారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుదర్శన్ గౌడ్ సతీమణి ఇటీవల పరమపదించగా వారిని పరామర్శించి మనోధైర్యాన్నిచ్చారు.సీనియర్ నాయకులు అనుపల బొర్రన్న వాళ్ళ అన్న ఇటీవలే మరణించగా వాళ్ళ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి తన సానుభూతి తెలిపారు .ఈ కార్యక్రమం లో భీంగల్ మున్సిపల్ వైస్ చైర్మన్ జె జె నర్సయ్య, జిల్లా యువజన కాంగ్రెస్ ఉప అధ్యక్షులు నాగేంద్ర, మెండోరా సర్పంచ్ రమేష్, లక్కోరా ఉప సర్పంచ్ రాము, గోపాల్ నాయక్, మోహన్ గోనుగొప్పుల గ్రామ సర్పంచ్ సేపూర్ చరణ్ గౌడ్, నేనావత్ నరేందర్, రాజగౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు గట్టు భూమేష్, భోజగౌడ్, కానూరి శంకర్, మురళి, శ్యామ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ ఫలాలు అందిపుచ్చుకోవాలి

మహనీయుల ఆశయ సాధన మాదిగ విద్యార్థుల కర్తవ్యం కావాలి

ఈ నెల 28న మీఖీ కామారెడ్డి జిల్లా కమిటీ ఎన్నిక



బిచ్కుంద,బతుకమ్మ: సమాజంలో రుగ్మతలు విపరీతంగా పెరిగిపోతున్న నేటి కాలంలో మాదిగ విద్యార్థులు ఏ వ్యసనాలకు లోనుకాకుండా చదువుకొని ఉన్నతమైన స్థాయిలో ఉండాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (మీఖీ) ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జి భైరపోగు శివకుమార్ మాదిగ పిలుపునిచ్చారు.
బిచ్కుంద మండల కేంద్రంలో ఉన్న జూనియర్ కళాశాలలో మాదిగ విద్యార్థులతో మీఖీ కమిటీ ఎన్నిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం మీఖీ నియోజకవర్గ ఇంచార్జి శంకపాలే మాణిక్ మాదిగ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భైరపోగు శివకుమార్ మాదిగ మాట్లాడుతూ “నిర్దీవమైన జంతువుల చర్మాన్ని ఒలిచి దాన్ని శుద్ధి చేసి దాని ద్వారా చెప్పులను, డప్పులను, సంచులను, వ్యవసాయ పరికరాలను తయారు చేసిన మొట్టమొదటి శాస్త్రీయ విజ్ఞానవంతులు మాదిగలే” అని అన్నారు.మన పూర్వీకుల నుండి శాస్త్రీయ విజ్ఞానాన్ని వారసత్వంగా అందిపుచ్చుకొని అన్ని రంగాల్లో అత్యున్నత స్థాయికి ఎదిగేలా లక్ష్యాలను నిర్దేశించుకోవాలని అన్నారు. అలాగే ఉన్నత విద్యావంతులుగా మాదిగ కులంలో ఉన్న పేదరికం, వెనుకబాటుతనం, నిరక్షరాస్యత, వివక్షతలను తొలగించుకోవడానికి బాధ్యతగా పని చేయాలని పిలుపునిచ్చారు.వీక్రా అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారు తన జీవితాన్ని ధారపోసి ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని సాధించారని, దాని ద్వారా 9% రిజర్వేషన్లు మాదిగలకు లభించాయని అన్నారు. ఆ రిజర్వేషన్ ఫలాలు అందుకొని విద్యా, ఉద్యోగాల్లో రాణించాలని కోరారు. అలాగే మహనీయులు కలలు కన్న కుల వివక్షత లేని సమాజ నిర్మాణం కోసం విద్యార్థులు పాటుపడాలని కోరారు. అందుకోసం ప్రతి మాదిగ విద్యార్థి మీఖీ లో చేరి మహనీయుల ఆశయాల సాధన కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.మండల, నియోజకవర్గాల కమిటీలు పూర్తి చేసుకుని ఈ నెల 28న కామారెడ్డి జిల్లా కేంద్రంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (మీఖీ) జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని, ఆ సమావేశానికి పెద్ద ఎత్తున మాదిగ విద్యార్థులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

మీఖీ కమిటీ:
అధ్యక్షులు – సాయిలు మాదిగ,
ఉపాధ్యక్షులు – బబ్లు మాదిగ,
ప్రధాన కార్యదర్శి – సాయి కుమార్ మాదిగ, అధికార ప్రతినిధి – అశోక్ మాదిగ, కార్యదర్శులు – ప్రవీణ్ మాదిగ, గోపాల్ మాదిగ, శివ ప్రసాద్ మాదిగ

మహిళా విభాగం:
అధ్యక్షులు – వైశాలి మాదిగ,
ఉపాధ్యక్షులు – శైలజ మాదిగ,
ప్రధాన కార్యదర్శి – శైలజ మాదిగ, వైష్ణవి మాదిగ లను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో వీక్రా సీనియర్ నాయకులు పండారి మాదిగ, బాలాజీ మాదిగ పాల్గొన్నారు.

‘ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా’ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

మద్నూర్ ,బతుకమ్మ :రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ‘ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా’ పథకం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం కామారెడ్డి జిల్లా, మద్నూర్ మండలం, తడిహిప్పర్గ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ముఖ్య మంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్కల నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం, రాష్ట్రంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పిస్తోంది.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఇప్పటికే వివిధ ప్రభుత్వ శాఖల పరిధిలో ఉన్న బీమా పథకాలలో కొనసాగుతున్న వారు ఆయా పథకాలలోనే కొనసాగుతారని, మిగిలిన అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ కొత్త బీమా పథకం వర్తిస్తుందని స్పష్టం చేశారు. నవంబర్ 23 నుండి నవంబర్ 28, 2026 వరకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరించబడతాయి. కావున, తడిహిప్పర్గ గ్రామంలోని అర్హులైన కుటుంబాలన్నీ నవంబర్ 28 లోపు తమ అవసరమైన పత్రాలతో (ఆధార్ కార్డు, రేషన్ కార్డు, మొబైల్ నంబర్ మొదలైనవి) పంచాయతీ కార్యాలయంలో సంప్రదించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మద్నూర్ మండల రెవెన్యూ అధికారి (వీఆర్ఓ) ఎండీ ముజిబ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె. గంగన్న, గ్రామ సర్పంచ్ అశ్విని సుదర్శన్ కంకర్నె, ఉప సర్పంచ్ అంజలి ప్రహ్లాద్ సూర్యవంశీ, పంచాయతీ కార్యదర్శి జ్యోతి జాదవ్ ,కే మనోజ్ కుమార్. (ఎఆర్ఓ) డబ్ల్యూ. భీంరావు, అంగన్వాడీ టీచర్లు డబ్ల్యూ. విమల, డి. జయశ్రీ, ఆశా వర్కర్ హెచ్. సునీత మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



తెలంగాణ టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వెంకటేష్



నిజామాబాద్, బతుకమ్మ :తెలంగాణ టూ వీలర్ మెకానికల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఆకుల వెంకటేష్ నియమితులు అయ్యారు. ఈసందర్భంగా వెంకటేష్ మాట్లాడుతు... తనకు బాధ్యతలు అప్పగించడం ఎంతో సంతోషంగా, గర్వంగా ఉంది.అన్నారు.
నిజామాబాద్ జిల్లా టూ వీలర్ మెకానికల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మెకానిక్ సోదరుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ వచ్చానుఅన్నారు.ప్రస్తుతం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నాకు అప్పగించిన ఈ కొత్త బాధ్యతతో నా బాధ్యత మరింత పెరిగిందని భావిస్తున్నాను. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మెకానిక్ సోదరుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారి హక్కుల సాధన కోసం, సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతూ సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానుఅన్నారు.నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన తెలంగాణ టూ వీలర్ మెకానికల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తడిసిన వెంకటరెడ్డి , రాష్ట్ర కార్యదర్శి జోగు అశోక్ కుమార్, కాషియర్ వీరన్న శ్రీనివాసరెడ్డి లకు హృదయపూర్వక ధన్యవాదాలు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.అలాగే నాకు ఈ పదవి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, అభినందనలు తెలియజేస్తున్న ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

సూపర్ బ్రెయిన్ యోగతో

జ్ఞాపక శక్తి పెరుగుతుంది

అంతర్జాతీయ గుంజిళ్ళ ప్రచారకులు అందె జీవన్ రావు

నిజామాబాద్ రూరల్, బతుకమ్మ :సూపర్ బ్రెయిన్ యోగా వలన మెదడు చురుకుదనం పెరిగి జ్ఞాపక శక్తి మెరుగుపడుతుందని అంతర్జాతీయ గుంజిళ్ళ ప్రచారకులు అందె జీవన్ రావు తెలిపారు. మోపాల్ మండలం బాడ్సి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్–నేత ఆధ్వర్యంలో“ సూపర్ బ్రెయిన్ యోగా” అంశంపై రాష్ట్ర అవార్డు గ్రహీత, గుంజిళ్ళ అంతర్జాతీయ ప్రచారకులు అందె జీవన్ రావు సోమవారం వర్క్ షాప్ నిర్వహించారు. ఈ విషయం పరిశోధన ద్వారా తేలిందని, ఆ పరిశోధన వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు . సూపర్ బ్రెయిన్ యోగా ప్రతినిత్యం చేయడం వలన విద్యార్థులలో జ్ఞాపక శక్తి, అభ్యసనం, సృజనాత్మకత, జ్ఞానం, ఏకాగ్రత, గుర్తుంచుకోవడం, సమస్యా పరిష్కారం, వ్యాధి నిరోధక శక్తి మొదలైనవి పెంపొంది, సమస్యలు, ఆందోళనల నుండి ఉపశమనం కలుగుతుందని అన్నారు. ఉదయం సూపర్ బ్రెయిన్ యోగా చేయడం వలన రోజంతా పదునైన మనసుతో రోజువారీ కార్యక్రమములలో చురుకుగా పాల్గొన వచ్చునని తెలిపారు . అనంతరం విద్యార్థులచే 14 రౌండ్లు సూపర్ బ్రెయిన్ యోగా చేయించారు. పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు వెంకట్ నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు సూపర్ బ్రెయిన్ యోగా ను ప్రతి రోజు ఆచరిస్తూ మేధో సంపత్తిని, ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేందర్ రెడ్డి, చంద్రకళ, విద్యా సాగర్, కైలాష్, జ్యోతి, పవన్ కుమార్, బుచ్చన్న, క్లబ్ పీ ఎస్ టీలు తదితరులు పాల్గొన్నారు.

